
ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, రాజమహేంద్రవరం

# శ్రీ ఆదిత్య డిగ్రీ మహిళా కళాశాల

భీమవరం



**గిడుగు వెంకట రామమూర్తి పంతులు**

(1863 – 1940) · వ్యావహారిక భాషోద్యమ పితామహుడు

తెలుగు శాఖ ఆధ్వర్యంలో

## తెలుగు భాషా దినోత్సవం – 2026

తేదీ : 29 ఆగస్టు 2026, శనివారం

**నివేదిక**

కార్యక్రమ ఛాయాచిత్ర సహిత నివేదిక

సమర్పణ

**తెలుగు శాఖ, అధ్యాపక బృందం**

అందించినది

**ప్రధానాచార్యులు గారికి**

# విషయ సూచిక


| క్ర.సం. | విషయం | పేజీ |
|---|---|---|
| 1 | కార్యక్రమ నేపథ్యం – గిడుగు రామమూర్తి పంతులు గారి స్మరణ | 3 |
| 2 | కార్యక్రమ వివరాలు – పోటీల జాబితా, భాగస్వామ్యం | 4 |
| 3 | ప్రారంభోత్సవం – జ్యోతి ప్రజ్వలన | 5 |
| 4 | ప్రసంగాలు | 6 |
| 5 | పోటీలు – విద్యార్థినుల భాగస్వామ్యం | 7 |
| 6 | విజేతల జాబితా | 8 |
| 7 | బహుమతి ప్రదానోత్సవం – పద్యాల పోటీ | 9 |
| 8 | బహుమతి ప్రదానోత్సవం – సామెతల పోటీ | 10 |
| 9 | బహుమతి ప్రదానోత్సవం – వక్తృత్వ పోటీ | 11 |
| 10 | బహుమతి ప్రదానోత్సవం – వ్యాసరచన పోటీ | 12 |
| 11 | పత్రికా కథనాలు – ముగింపు | 13 |


| 100 | 4 | 12 |
|---|---|---|
| మొత్తం పాల్గొన్న విద్యార్థినులు | నిర్వహించిన పోటీలు | బహుమతులు పొందిన విజేతలు |

గమనిక : ఈ నివేదిక కళాశాల తెలుగు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలుగు భాషా దినోత్సవ కార్యక్రమానికి సంబంధించిన పూర్తి వివరాలను, ఛాయాచిత్రాలను కలిగి ఉంది.

# కార్యక్రమ నేపథ్యం

> “దేశ భాషలందు తెలుగు లెస్స” – మాతృభాషను బతికించుకోవడమే ఒక సంస్కృతిని బతికించుకోవడం.

తెలుగు భాషకు వన్నె తెచ్చిన మహనీయుడు, వ్యావహారిక భాషోద్యమ పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి పంతులు గారు 1863 ఆగస్టు 29న జన్మించారు. ఆనాటి పండితుల గ్రాంథిక భాషను పక్కనపెట్టి, సామాన్య ప్రజలు మాట్లాడే వ్యావహారిక భాషలోనే విద్యాబోధన, రచనలు సాగాలని ఆయన జీవితాంతం పోరాడారు. తెలుగుతో పాటు సవర గిరిజన భాషకు వ్యాకరణం, నిఘంటువు రూపొందించి ఆ భాషను కాపాడిన గొప్ప భాషా శాస్త్రవేత్త ఆయన. ఆయన కృషికి గుర్తింపుగా, ఆయన జయంతి అయిన ఆగస్టు 29ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం “తెలుగు భాషా దినోత్సవం”గా ప్రకటించింది.

ఈ స్ఫూర్తితో మా కళాశాలలో తెలుగు శాఖ ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ప్రధానాచార్యుల అధ్యక్షతన అధ్యాపక బృందం, విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కార్యక్రమ ఉద్దేశాలు

- మాతృభాష పట్ల విద్యార్థినులలో గౌరవం, అభిమానం పెంపొందించడం.
- విద్యార్థినులలోని రచనా, వక్తృత్వ, సృజనాత్మక నైపుణ్యాలను వెలికితీయడం.
- తెలుగు సాహిత్యం, సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించడం.
- గిడుగు రామమూర్తి పంతులు గారి భాషా సేవలను స్మరించుకోవడం.




కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమ వేదిక

# కార్యక్రమ వివరాలు

కళాశాలలో ఉదయం నుండి సాయంత్రం వరకు తెలుగు భాషకు సంబంధించిన నాలుగు పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అన్ని గ్రూపుల విద్యార్థినులు తమకు నచ్చిన పోటీలలో పేర్లు నమోదు చేసుకుని పాల్గొన్నారు. మొత్తం 100 మంది విద్యార్థినులు పాల్గొనగా, 12 మంది విజేతలు బహుమతులు అందుకున్నారు.

1 పద్యాల పోటీ | 2 సామెతల పోటీ | 3 వక్తృత్వ పోటీ | 4 వ్యాసరచన పోటీ

| క్ర.సం. | పోటీ / కార్యక్రమం | సమయం |
|---|---|---|
| 1 | ప్రారంభోత్సవం – జ్యోతి ప్రజ్వలన, ప్రార్థన | ఉ. 9:30 |
| 2 | పద్యాల పోటీ | మ. 12:00 |
| 3 | సామెతల పోటీ | మ. 12:20 |
| 4 | వక్తృత్వ పోటీ | మ. 2:00 |
| 5 | వ్యాసరచన పోటీ | మ. 2:30 |
| 6 | సాంస్కృతిక కార్యక్రమాలు | సా. 3:00 |
| 7 | బహుమతి ప్రదానోత్సవం – ముగింపు | సా. 4:00 |

## ముఖ్య అతిథులు / నిర్వాహకులు

| పేరు | హోదా / పాత్ర |
|---|---|
| ఎ. అనురాధ | ప్రధానాచార్యులు – అధ్యక్షత |
| బి. మావుళ్ళు | వైస్ ప్రిన్సిపాల్ |
| ఎం. జ్యోతి | తెలుగు శాఖాధిపతి – నిర్వహణ |
| బి.హెచ్. విజయలక్ష్మి | తెలుగు అధ్యాపకురాలు |

# ప్రారంభోత్సవం

కళాశాల ప్రాంగణంలో గిడుగు వెంకట రామమూర్తి పంతులు గారి చిత్రపటానికి పూలమాల వేసి, ప్రధానాచార్యులు గారు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థినులు ప్రార్థనా గీతం ఆలపించారు. అధ్యాపక బృందం, విద్యార్థినులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.



ప్రారంభోత్సవం – జ్యోతి ప్రజ్వలన

# ప్రసంగాలు

ప్రధానాచార్యులు గారు మాట్లాడుతూ – మాతృభాషలో ఆలోచించేవారే గొప్ప ఆలోచనలు చేయగలరని, ఇతర భాషలు నేర్చుకోవడం అవసరమే అయినా మాతృభాషను ఎన్నడూ మరవకూడదని విద్యార్థినులకు సూచించారు. తెలుగు శాఖ అధ్యాపకులు గిడుగు వారి జీవిత విశేషాలను, వ్యావహారిక భాషోద్యమ ప్రాధాన్యాన్ని వివరించారు. విద్యార్థినులు కూడా తెలుగు భాష గొప్పతనంపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు.



తెలుగు శాఖ అధ్యాపకుల ప్రసంగం



తెలుగు శాఖ అధ్యాపకుల ప్రసంగం

# పోటీలు – విద్యార్థినుల భాగస్వామ్యం

తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా విద్యార్థినులకు **పద్యాల పోటీ, సామెతల పోటీ, వక్తృత్వ పోటీ, వ్యాసరచన పోటీ** అనే నాలుగు పోటీలు నిర్వహించారు. అన్ని గ్రూపుల విద్యార్థినులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు.



పోటీలలో పాల్గొన్న విద్యార్థినులు

# విజేతల జాబితా

న్యాయనిర్ణేతలుగా వ్యవహరించిన అధ్యాపక బృందం మూల్యాంకనం అనంతరం ప్రకటించిన విజేతల వివరాలు :

| క్ర.సం. | పోటీ | ప్రథమ బహుమతి | ద్వితీయ బహుమతి | తృతీయ బహుమతి |
|---|---|---|---|---|
| 1 | పద్యాల పోటీ | లలిత (B.Sc CS) | నాగేశ్వరి (B.Sc AI-A) | సౌమ్య (B.Sc AI-A) |
| 2 | సామెతల పోటీ | ఎస్.కె. రిజ్వానా (BCA-DS) | నాగేశ్వరి (B.Sc AI-A) | సాయి తేజ శ్రీ (B.Sc AI-A) |
| 3 | వక్తృత్వ పోటీ | సునీత (B.Sc DS) | రీతు కుసుమ | హాజీరా మహమ్మద్ (B.Sc DS) |
| 4 | వ్యాసరచన పోటీ | ఎస్.కె. రిజ్వానా (BCA-DS) | జి. సువర్ణ రత్నం (B.Sc AI-A) | టి. జ్యోత్స్న (BBA) |

విజేతలందరికీ ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేయడం జరిగింది. పాల్గొన్న విద్యార్థినులందరినీ అధ్యాపక బృందం అభినందించింది.

# బహుమతి ప్రదానోత్సవం – పద్యాల పోటీ

పద్యాల పోటీలో ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేయడం జరిగింది.




పద్యాల పోటీ – ప్రథమ బహుమతి




పద్యాల పోటీ – ద్వితీయ బహుమతి




పద్యాల పోటీ – తృతీయ బహుమతి

# బహుమతి ప్రదానోత్సవం – సామెతల పోటీ

పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు ప్రధానాచార్యులు ఎ. అనురాధ గారి చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేయడం జరిగింది.




సామెతల పోటీ – ప్రథమ బహుమతి




సామెతల పోటీ – ద్వితీయ బహుమతి




సామెతల పోటీ – తృతీయ బహుమతి విజేత

# బహుమతి ప్రదానోత్సవం – వక్తృత్వ పోటీ

వక్తృత్వ పోటీలో ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేయడం జరిగింది.




వక్తృత్వ పోటీ – ప్రథమ బహుమతి




వక్తృత్వ పోటీ – ద్వితీయ బహుమతి




వక్తృత్వ పోటీ – తృతీయ బహుమతి

# బహుమతి ప్రదానోత్సవం – వ్యాసరచన పోటీ

వ్యాసరచన పోటీలో ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేయడం జరిగింది.




వ్యాసరచన పోటీ – ప్రథమ బహుమతి



వ్యాసరచన పోటీ – ద్వితీయ బహుమతి



వ్యాసరచన పోటీ – తృతీయ బహుమతి

# పత్రికా కథనాలు

## శ్రీ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

భీమవరం, ఆగస్టు 29(వార్త లోకం న్యూస్ పశ్చిమగోదావరి జిల్లా ఇంచార్జ్ నిమ్మల శ్రీరామ్)

శ్రీ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల, భీమవరంలో తెలుగు భాషా దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. తెలుగు భాష యొక్క విశిష్టత, గొప్పతనం, సాహిత్య వైభవాన్ని విద్యార్థినులకు తెలియజేస్తూ పలు కార్యక్రమాలను నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ ఎం. శ్రీనివాస్, ప్రిన్సిపాల్ ఎ. అనురాధ, వైస్ ప్రిన్సిపాల్ బి. మావుళ్ళు, ఏ.ఓ. జయ్ కుమార్, తెలుగు విభాగాధిపతి ఎం. జ్యోతి, తెలుగు అధ్యాపకురాలు బి. విజయలక్ష్మి, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థినులకు వివిధ పోటీలు నిర్వహించారు. విద్యార్థినులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థినులకు కళాశాల డైరెక్టర్, ప్రిన్సిపాల్ మరియు ఇతర ప్రముఖుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.అనంతరం తెలుగు భాష, సాహిత్య అభివృద్ధికి కృషి చేస్తున్న తెలుగు విభాగ



అధ్యాపకులను ఘనంగా సత్కరించి, అభినందించారు.ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ ఎం. శ్రీనివాస్ మాట్లాడుతూ తెలుగు భాష మన సంస్కృతి, సంప్రదాయాలు మరియు మన ఆత్మగౌరవానికి ప్రతీక అని అన్నారు. విద్యార్థులు తెలుగు భాషను ప్రేమించి, గౌరవించి, దాని గొప్పతనాన్ని భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు.

ప్రిన్సిపాల్ ఎ. అనురాధ మాట్లాడుతూ విద్యార్థుల్లో తెలుగు భాష పట్ల ఆసక్తిని పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. తెలుగు భాషను మాట్లాడటం, చదవడం, రాయడం ద్వారా భాషా పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని





సూచించారు.కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినులు, అధ్యాపకులు మరియు సిబ్బంది తెలుగు భాష పట్ల తమ అభిమానాన్ని చాటుకున్నారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

వార్త లోకం న్యూస్ – 29 ఆగస్టు 2026

## శ్రీ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

భీమవరం, ఆగస్ట్29 గోదావరి తరంగిణి: శ్రీ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల, భీమవరంలో తెలుగు భాషా దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. తెలుగు భాష యొక్క విశిష్టత, గొప్పతనం, సాహిత్య వైభవాన్ని విద్యార్థినులకు తెలియజేస్తూ పలు కార్యక్రమాలను నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ ఎం. శ్రీనివాస్, ప్రిన్సిపాల్ ఎ. అనురాధ, వైస్ ప్రిన్సిపాల్ బి. మావుళ్ళు, ఏ.ఓ. జయ్ కుమార్, తెలుగు విభాగాధిపతి ఎం. జ్యోతి, తెలుగు అధ్యాపకురాలు బి. విజయలక్ష్మి, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థినులకు వివిధ పోటీలు నిర్వహించారు. విద్యార్థినులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థినులకు కళాశాల డైరెక్టర్, ప్రిన్సిపాల్ మరియు ఇతర ప్రముఖుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.అనంతరం తెలుగు భాష, సాహిత్య అభివృద్ధికి కృషి చేస్తున్న తెలుగు విభాగ అధ్యాపకులను ఘనంగా సత్కరించి, అభినందించారు.

ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ ఎం. శ్రీనివాస్ మాట్లాడుతూ తెలుగు భాష మన సంస్కృతి, సంప్రదాయాలు మరియు మన ఆత్మగౌరవానికి ప్రతీక అని అన్నారు. విద్యార్థులు తెలుగు భాషను ప్రేమించి, గౌరవించి, దాని గొప్పతనాన్ని భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు.

ప్రిన్సిపాల్ ఎ. అనురాధ మాట్లాడుతూ విద్యార్థుల్లో తెలుగు భాష పట్ల ఆసక్తిని పెంపొందించేందుకు



ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. తెలుగు భాషను మాట్లాడటం, చదవడం, రాయడం ద్వారా భాషా పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.

కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినులు, అధ్యాపకులు మరియు సిబ్బంది తెలుగు భాష పట్ల తమ అభిమానాన్ని చాటుకున్నారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

గోదావరి తరంగిణి – 29 ఆగస్టు 2026

కళాశాల ప్రధానాచార్యులు గారి ప్రోత్సాహంతో, అధ్యాపక బృందం సహకారంతో, విద్యార్థినుల ఉత్సాహభరిత భాగస్వామ్యంతో తెలుగు భాషా దినోత్సవ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# శుభం

ఎం. జ్యోతి
తెలుగు శాఖాధిపతి

ఎ. అనురాధ
ప్రధానాచార్యులు